క్లుప్తంగా

రేపటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు

కొణిజర్ల: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామ సభలు ఈ నెల 28 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ కె.మహాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ మహాలక్ష్మి, తహసీల్దార్ ఎండీ తఫజుల్ హుస్సేన్‌ల నేతృత్వంలో రెండు బృందాల మండల స్థాయి అధికారులు ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 28న ఉప్పలచలక, గద్దలగూడెం, కొండవనమాల, కొత్తకాచారం, 29న అంజనాపురం, లక్ష్మీపురం, చిన్నమునగాల, పెద్దమునగాల, 30న మెకాలకుంట, గుబ్బగుర్తి, గోపవరం, లింగగూడెం, 2024 జనవరి 2న తీగలబంజర, సాలెబంజర, చిన్నగోపతి, పెద్దగోపతి, 3న గుండ్రాతిమడుగు, సింగరాయపాలెం, రాజ్యా తండా, అమ్మపాలెం, 4న మల్లుపల్లి, రామనర్సయ్యనగర్, అన్నవరం, తుమ్మలపల్లి, 5న కొణిజర్ల, బోడియాతండా, తనికెళ్ల, 6న తనికెళ్లలో గ్రామసభలు నిర్వహించిన ప్రభుత్వం ప్రకటించిన ఆరుగ్యారంటీలకుగాను లబ్ధిదారుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శివ మాలధారుల ఇరుముడి



ఇరుముడి కడుతున్న అర్చకులు

తల్లాడ: తల్లాడలో మంగళవారం శివ మాలధారుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. 41 రోజుల కఠిన దీక్ష అనంతరం స్థానిక శివాలయంలో అర్చకులు కంచెల సతీష్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టారు. ఇరుముడితో శివ మాలధారులు శ్రీ కాళహస్తికి తరలివెళ్లారు.

మల్లు నందిని పరామర్శ



పరామర్శిస్తున్న మల్లు నందిని

వైరా: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని మంగళవారం వైరాలో పర్యటించారు. భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా ఆయన్ని పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, పీసీసీ సభ్యుడు వడ్డె నారాయణరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాలేటి నరసింహారావు, వీరయ్య చౌదరి, గంగారావు, వెంకటేశ్వరరావు, మల్లు రామకృష్ణ, కొండలు, మున్నా యాదవ్, నిప్పు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో కొల్లి శాంతమ్మ మృతదేహం వద్ద మల్లు నందిని నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు, కిలారు మనోహర్, బందెల నాగార్జున్, షేక్ అబ్దుల్ మజీద్, తూము కోటేశ్వరరావు, పెంట్యాల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, చీరలు పంపిణీ



పెనుబల్లి: దుప్పట్లు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

పెనుబల్లి : సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ దశరథ్ ఇచ్చిన ఆర్థికసాయంతో మండలంలోని టేకులపల్లి గ్రామంలో ఇటుక పనిచేస్తున్న కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ చైర్మన్ ఎస్‌కె.అబ్దుల్ సలాం, క్లబ్ సభ్యులు మిట్టపల్లి జనార్దన్, పోట్రు వెంకటేశ్వరరావు, పొన్నగంటి వినాయక ప్రసాద్, బజ్జూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ పంచాయతీ నారాయణపురంలో మూకర మనీషా పుట్టిన రోజు, క్రిస్మస్ పురస్కరించుకొని పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ మూకర ప్రసాద్, విజయలక్ష్మి, మూకర చార్లెస్, జయరాజు, మోహన్‌రావు, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఎర్రుపాలెం: మండలంలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలో మంగళవారం పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, జానీబాషా, దిరిశాల వెంకటనారాయణ, సామినేని హనుమంతరావు, సామినేని రవీంద్ర, బండి వెంకటనారాయణ, నంద్రు కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పోయి.. రబీ వచ్చే..

అయినా మెరుగుపడని సాగర్ కాల్వలు

- ఎక్కడ చూసినా అల్లుకుపోయిన జమ్మి, పిచ్చి తీగ
- పేరుకుపోయిన సిల్ట్‌తో నీటి సరఫరాకు అడ్డంకులు



లక్ష్మీనగర్ వద్ద పేరుకుపోయిన సిల్ట్



తల్లాడ సమీపాన సిరిపురం మేజర్ కాల్వలో జమ్మి, నిలిచిన చెత్తాచెదారం

తల్లాడ: నాగార్జునసాగర్ కాల్వల్లో ఏటా నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతూనే ఉంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు సరిగా పడక సగం మంది రైతుల పంట మాత్రమే చేతికి వచ్చింది. ఖరీఫ్ ముగిసి ఇప్పుడు రైతులు రబీ సీజన్‌కు సిద్ధమవుతున్నారు. నాగార్జునసాగర్‌లో డెడ్ స్టోరేజ్‌కు దగ్గరలో నీటి మట్టం ఉండటంతో రబీలో కాల్వలకు నీరు విడుదలయ్యే అవకాశం లేదు. ఒకవేళ నీరు విడుదల చేసినా కాల్వల్లో పెరిగిన పిచ్చితీగ, జమ్మికి తోడు పేరుకుపోయిన సిల్ట్‌తో నీరు ముందుకు సాగే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఖరీఫ్‌లో 24 వేల ఎకరాలు...

ఈ ఏడాది ఖరీఫ్‌లో మండలంలో 24 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. రెండు నెలల తర్వాత పొట్ట దశ నుంచే నీటి ఎద్దడి ప్రారంభమైంది. వర్షాలు కురవక, సాగర్ నీరు విడుదల కాక పైరు వడబడి ఎండిపోయింది. చివరలో సాగర్ నీరు విడుదల చేసేటప్పటికే 10 వేల ఎకరాల్లో పంట ఎండిపోయింది. మండలంలోని సిరిపురం, వెంగన్నపేట, రామచంద్రాపురం, పుణ్యపురం మేజర్ల దిగువ భూముల రైతులే ఎక్కువ మంది నష్టపోయారు. మిగిలిన 14 వేల ఎకరాల్లో కూడా నీరు సమృద్ధిగా అందక దిగుబడిపై ప్రభావం చూపింది. కొన్నిచోట్ల దిగుబడి తగ్గిపోయింది.

రబీలో బీళ్లుగానే..

రబీలో మండలంలోని వరి పొలాలన్నీ బీళ్లుగానే ఉండి పోయే అవకాశం ఉంది. ఖరీఫ్‌లో ఎకరానికి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులు రబీ సాగుతో ఆ నష్టాన్ని పూడ్చుకుందామనుకున్నారు. రబీ సీజన్ నాటికి కూడా సాగర్‌లో నీటి మట్టం డెడ్ స్టోరేజ్ దగ్గరలో ఉండటంతో సాగుకు నీరు సరఫరా కాదు. దీంతో వరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది.

నారుమడి రెడీ..

నాగార్జునసాగర్‌లో నీటి మట్టం తక్కువగా ఉన్నందున పైర్లకు నీటి సరఫరా జరిగే పరిస్థితి లేదని అనధికారికంగా తెలుస్తోంది. అయినప్పటికీ ఆశ చంపుకోలేని రైతులు వరి నార్లు పోశారు. రబీ సాగుకు నార్లు పోసి పెంచుతున్నారు. ఖరీఫ్ ముగిసిన వెంటనే బావులు, విద్యుత్ మోటార్ల కింద వరి నార్లు పోశారు.

సిబ్బంది నిర్లక్ష్యంతోనే..

ఎన్ఎస్పీ మేజరు, మైనర్ కాల్వల్లో నాచు, గడ్డి, జమ్మి, పిచ్చి చెట్లు, కంప చెట్లు కాల్వల నిండా అల్లుకుపోయాయి. పై నుంచి వరదకు కొట్టుకొచ్చిన వ్యర్థ పదార్థాలు సిరిపురం మేజరులో మల్లవరం, తల్లాడ, లక్ష్మీనగర్ సమీపంలో నిలిచిపోయాయి. వీటిని తొలగించే నాథుడే లేడు. ఎన్ఎస్పీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం అలాగే ఉంది. దీనికి తోడు కంపచెట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. ఇవి నీటి సరఫరాకు ఆటంకంగా మారాయి. సిరిపురం మేజరు కింద మండలంలో అత్యధికంగా 8 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ మేజరులోనే గడ్డి, పిచ్చితీగ బాగా పెరిగింది. గూడూరు, రామచంద్రాపురం, పుణ్యపురం మేజర్ల కింద మరో 18 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. నీరు సరఫరా కాని సమయంలోనైనా కాల్వలను బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

రెండు పంటలు నష్టపోయా..



ఖరీఫ్‌లో 4 ఎకరాల్లో వరి పైరు సాగు చేశాను. పొట్టదశకు వచ్చిన తర్వాత వరి పొలం ఎండిపోయింది. రబీలో పంట వేద్దామంటే సాగర్ నీరు విడుదల చేయటం లేదని ప్రకటించారు. రెండు పంటలు నష్ట పోయా. ఖరీఫ్‌లో నాలుగు ఎకరాల మీద లక్ష రూపాయల వరకు అప్పు అయింది. రబీలో తీరుద్దామంటే నీటి సరఫరా లేకుండా పోయింది.

– కర్లకంటి భూషణం, బిల్లుపాడు

ప్రభుత్వమే ఆదుకోవాలి



ఖరీఫ్, రబీ పంటలను నష్టపోయాం. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులను గుర్తించి నష్ట పరిహారం చెల్లించాలి. రబీలో కూడా నీరు విడుదల చేయకపోవటంతో వరి పొలాలు ఇక బీళ్లుగానే మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరిశీలించి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి.

– కోటేరు శ్రీనివాసరెడ్డి, తల్లాడ

రబీకి నీటి విడుదల కష్టమే ..



రబీ పంటకు నీటి విడుదల కష్టమే. నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజ్‌కు దగ్గరలోఉండటం నీటి మట్టం ఉండటం వల్ల రబీలో నీరు విడుదల చేసే పరిస్థితి లేదు. రైతులు తొందర పడి వరి నాట్లు వేసుకోవ పోవటమే మంచిది, కాల్వల మరమ్మతులకు నిధులు లేకపోవడంతో మరమ్మతులు జరగడం లేదు.

– శ్రీనివాసరావు, ఎన్ఎస్పీ డీఈ

సిద్దారెడ్డి సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: మాజీ మంత్రి స్వర్గీయ శీలం సిద్దారెడ్డి సేవలు చిరస్మరణీయమని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బనిగండ్లపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో మాజీ మంత్రి సిద్దారెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, శీలం ఉమామహేశ్వరి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, షేక్ జానీబాషా, శీలం శ్రీనివాసరెడ్డి, బీష్మారెడ్డి, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రవికుమార్, వెదురు కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సాంబ, కోనా సత్యనారాయణగుప్తా, వేణు, బాషా పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయ వార్షికోత్సవం

తల్లాడ: మండలకేంద్రంలోని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో మంగళవారం చతుర్థ వార్షికోత్సవ హోమం నిర్వహించారు. అర్చకులు తనుగుల మణికంఠ శర్మ గణపతి పూజ, స్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాసా నాగేంద్రప్రసాద్, భాస్కరా చారి, శ్రీనువాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగాకు నివాళి

ఎర్రుపాలెం: మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో మంగళవారం రింగ్‌సెంటర్‌లో మున్నూరుకాపు సంఘం నాయకులు రంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నాయకులు సూరంశెట్టి భాస్కర్‌రావు, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, మద్దికాయల ప్రవీణ్‌కుమార్, శ్రీపాలశెట్టి శివశంకర్, రాధాకృష్ణ, పుప్పాల శ్రీనివాసరావు, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, శ్రీపాలశెట్టి వెంకట్రావు, అనుమకొండ భార్గవ్, గోగినేని సూర్యనారాయణ జానకి శివ, పసుపులేటి అరవింద్, మిర్యాల వెంకటేశ్వరరావు, ధనిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు విడుదల చేయాలి

పెనుబల్లి : రైతుబంధును వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం వీయంబంజర్‌లో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికి తెల్లరేషన్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తాండ్ర రాజేశ్వరరావు, నల్లమల్ల అరుణ్‌ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకల బాజీ, సి.వెంకటేశ్వరరావు, సత్యం, మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పెనుబల్లి : ఆత్మా కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ తల్లి నున్నా లక్ష్మీదేవి ఇటీవల మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మంగళవారం లంకపల్లిలో లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు సోమరాజు సీతారామారావు తదితరులు ఉన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి

కల్లూరు: కల్లూరు శ్రీ షిర్డీ సాయిరామధ్యాన మందిరంలో మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుంచి అష్టోత్తర మధుసూదన శర్మ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. 108 కలశాలతో 108 మంది దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.నవీన్ ఉచిత దంత పరీక్షలు, డీఓఏ ఆర్.నరేష్ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు ప్రారంభించారు. సర్పంచ్ లక్కినేని నీరజ, డాక్టర్ లక్కినేని రఘు, ఆలయ కమిటీ సభ్యులు కొప్పరపు బలరామ్, గుగులోత్ బాబాజి, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గరపు మురళి, వాసాల తిరుపతయ్య, సొంతి రాంబాబు, పుల్లారావు, హరి తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం

మంత్రి తుమ్మలకు గుమ్మడి వినతిపత్రం



వినతిపత్రం అందజేస్తున్న గుమ్మడి నర్సయ్య

కారేపల్లి: పలు సమస్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఖమ్మంలో మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. కారేపల్లి మండల పరిధిలోని కోటిలింగాల వద్ద బుగ్గవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, వాగుపై వంతెన లేకపోవడంతో వాగు అవతల ఉన్న పొలాలకు వెళ్లాలంటే రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహాశివరాత్రి సమయంలో బుగ్గవాగు అవతల ఉన్న శ్రీకోటిలింగాల వద్ద జరిగే జాతరకు భక్తులకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ నాయకులు గుగులోతు తేజానాయక్, ఎన్వీ రాకేష్, తాటి పాపారావు, రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు ఎన్నికలు కీలకం



మాట్లాడుతున్న నర్సింహారావు

సత్తుపల్లిరూరల్: సింగరేణి మనుగడకు, కార్మిక హక్కుల పరిరక్షణకు సింగరేణి ఎన్నికలు కీలకమైనవని భావిసున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు అన్నారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఉన్న గుర్తింపు సంఘాలు మాయమాటలతో సంస్థ ఆస్తుల పరిరక్షించడంలో విఫలమయ్యాయన్నారు. ఈ ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిట్ సెక్రటరీ జె.నర్సింహారావు, ఉపాధ్యక్షుడు దారా భీమయ్య దమ్మలపాటి నర్సింహారావు, కాగితం వెంకటేశ్వరరావు, బి.శ్రీధర్, మల్లెంపాటి నర్సయ్య పాల్గొన్నారు.

గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

సత్తుపల్లి: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ, కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంట్‌ల వద్ద బుధవారం జరిగే ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 984 మంది సింగరేణి కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మూడు కేంద్రాల వద్ద మూడు బ్యాలెట్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. జేవీఆర్ ఓసీలో 614 మంది, కిష్టారం ఓసీలో 130 మంది, సీహెచ్‌పీలో 240 మంది ఓటింగ్‌లో పాల్గొంటున్నట్లు జేవీఆర్ ఓసీ పీఓ ఎస్.వెంకటాచారి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు.



పోలింగ్ కేంద్రం వద్ద బారికేడ్లు

విందు.. పసందు..?

కార్మికులకు విందులు, డబ్బులతో ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీ (గడియారం), ఏఐటీయూసీ (నక్షత్రం), హెచ్‌ఎంఎస్ (త్రాసు), సీఐటీయూ (ఉదయించే సూర్యుడు), ఇఫ్టూ (చక్రంలో సుత్తి), బీఎంఎస్(కాగడా) గుర్తులతో పోటీలో ఉన్నాయి. పదేళ్ల నుంచి గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ ఈ సారి నామమాత్రంగానే ఉండటంతో ప్రధాన పోటీ ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ మధ్యనే ఉండే అవకాశం ఉంది.



సింగరేణి పీఓ కార్యాలయం

వాసవీక్లబ్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



రాగమయిని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

సత్తుపల్లిటౌన్: ఎన్నో ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాసవీక్లబ్ సేవలు అభినందనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీజ్ఞాన సరస్వతీదేవి విగ్రహాన్ని మంగళవారం ఆమె ఆవిష్కరించారు. విగ్రహాన్ని బహూకరించిన పోలిశెట్టి శివకుమార్‌ను ఆమె అభినందించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, వాసవీక్లబ్ అధ్యక్షుడు పోకూరి కృష్ణప్రసాద్, గుడిమెట్ల ప్రసాద్, సోమిశెట్టి శ్రీధర్, గుండు శ్రీనివాసరావు, గంగిశెట్టి జగదీష్, వనమా నరేష్, ఏపూరి పురుషోత్తం, మొరిశెట్టి సాంబశివరావు, సూర్యనారాయణ, ఆదినారాయణ, పసుమర్తి గోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతకాని: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. మండలపరిధిలోని నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రతీ ఒక్కరికి చేరుకోవాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పలు పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చాట్ల సురేష్, తుడుం రాజేష్, ఎంపీటీసీ సభ్యులు చాట్ల భగవాన్, పెంట్యాల భారతమ్మ, పంచాయతీ కార్యదర్శులు వినోద్‌కుమార్, ప్రణీత, ఐకేపీ సీసీలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సంకల్ప యాత్రలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాబా ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న నాయకులు

వేంసూరు: మండలపరిధిలోని మర్లపాడులో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహాన్ని తీరొక్క పూలతో అలంకరించడంతో పాటు, భక్తులతో పూలభిషేకం నిర్వహించారు. నాయకులు తుమ్మల యుగేందర్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్ని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్నదానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

సత్తుపల్లిటౌన్: గుండె ఆగితే సీపీఆర్‌తో రక్షించే విధానంపై సత్తుపల్లి గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేష్ అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టాడు. ఇప్పటి వరకు సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించగా.. ప్రస్తుతం టీ షర్ట్‌పై సీపీఆర్ విధానం ముద్రించిన చిత్రాలతో అవగాహన కల్పిస్తున్నారు. ఈ టీషర్ట్‌ను మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆవిష్కరించి అభినందించారు. హెచ్‌ఎం చక్రపాణి, ఉపాధ్యాయుడు నర్సింహారావు, వెంకటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాటం..

- ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

మధిరరూరల్: మధిర పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం సమీపంలోని వాసిరెడ్డి వెంకటపతి స్థూపం వద్ద పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మండల కార్యదర్శి వూట్ల కొండలరావు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల కోసం నిలబడి పోరాడేది ఒక్క ఎర్రజెండానే అనే విషయాన్ని నేటితరం గుర్తుంచుకోవాలన్నారు. నాయకులు మంగళగిరి రామానుజం, పంగా శేషగిరి, చెరుకూరి వెంకటేశ్వరరావు, మారారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, జిల్లా బ్రహ్మం, నాయకర్, రామకృష్ణ, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



మధిరరూరల్: మాట్లాడుతున్న రవిబాబు

చింతకాని: సీపీఐ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నైజాం నవాబులను ఎదురించి వేలమంది ప్రాణత్యాగం చేసి వేలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులకు దక్కుతుందన్నారు. నాయకులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల నాయకులు మార్గం శ్రీను, తాళ్లూరి యాదగిరి, బొడ్డు కొండలరావు, దస్తగిరి పాల్గొన్నారు.

కొణిజర్ల: భూమి కోసం భుక్తి కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాల చరిత్ర కమ్యూనిస్టులదే సీపీఐ నాయకులు దొండపాటి రమేష్ అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ మండల కార్యాలయంలో సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు కొమ్మినేని వెంకయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, గొడ్డుగొర్ల రాంబాబు, ఎస్‌కె.రజాక్, గోపయ్య, వెంకన్న, భాస్కరరావు, సైదులు, వెంకయ్య తదిరులు పాల్గొన్నారు.



చింతకానిలో..



కొణిజర్ల: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు